# పాటల తుపాకి @ జుపాకి విజయ్ !!

తన స్వరంతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేస్తున్న ఇచ్చోడ సింగర్

సహజమైన గాత్రం, ఆడంబరంలేని శైలి.. హృదయాలను హత్తుకుంటున్న రాగాలు

వినసొంపుగా లవ్ సాంగ్స్ , ఫోక్స్ సాంగ్స్ .. యూట్యూబ్ లో ట్రెండ్

పలు టీవీ షో లలో పాల్గొన్న విజయ్

అవకాశం వస్తే సినీ ఇండస్ట్రీ వైపే నా ప్రయాణం : 'వాస్తవ నేస్తం' తో సింగర్ 'జుపాకి విజయ్'



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ డెస్క్ :** ఆ యువకుడి ఇంటి పేరు జూపాకి. అతడు పాడే పాటలు తుపాకీ తూటల్లా పేలుతున్నాయి. నేటి యువతరాన్ని మైమ రిపిస్తూ మంత్ర ముగ్ధుల్ని చేస్తున్నాయి... తన పాటలతో అందర్నీ ఆకట్టుకుంటున్నాడు.. అతడు పాడే పాటలలోని భావాలు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి. అచ్చ తెలుగులోనే కాదు.. మరాఠీ పాటలను సైతం అలవోకగా పాడుతూ అందరి మన్ననలను పొందుతున్నాడు. తన ఫోక్ గానంతో యూ ట్యూబ్ ను షేక్ చేస్తున్నాడు.. యూ ట్యూబ్ లోనీ సింగర్ జుపాకి విజయ్ పాడిన పాటలకు అందరూ ఫిదా అవుతున్నారు.

గాయకుడి నేపథ్యం..

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన జుపాకీ రాజు – కళావతి దంపతుల కుమారుడు విజయ్. పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి ర్యాంక్ సాధించాడు. తన తండ్రి ఇచ్చోడలోని ఎమ్మార్పీ కాంట్రాక్ట్ బేసిక్ లో విధులు నిర్వహిస్తూ ఇటీవలనే అనారోగ్యంతో మృతి చెందాడు. చిన్నప్పటి నుంచి విజయ్ కి పల్లె పాటలు అంటే ఎంతో ఇష్టం. అతనిలో రచయిత కూడా ఉన్నాడు. గత ఐదు ఏళ్లుగా తన ప్రతిభతో పల్లె పాటలు, దేశ భక్తి, జాన పద గేయాలను రాశాడు. వాటిని అలవోకగా ఆలపి స్తున్నాడు. తన స్నేహితులు తుపాకీ విజయ్ గా పిలుస్తుండడంతో చాలా హ్యాపీగా ఉందని





అంటున్నాడు.

యూ ట్యూబ్ లో ట్రెండ్..

ప్రస్తుతం యూ ట్యూబ్ హవా వీస్తోంది. యూ ట్యూబ్ లో ఫోక్ పాటలకు విపరీతమైన ఆదరణ లభిస్తోంది. తన ప్రత్యేక శైలి, వినసొంపైన స్వరంతో వీక్షకుల హృదయాన్నీ జుపాకి విజయ్ గెలుచుకున్నాడు. ఇతడు ఆలపించిన పాటలకు కొత్త స్వరాలు అల్లు తుండడంతో అవి ప్రస్తుతం యూ ట్యూబ్‌లో వరుస గా ట్రెండ్ అవుతున్నాయి. కొన్ని వారాల వ్యవధిలోనే లక్షలాది వీక్షణలు సాధించాయి. విజయ్ పాటలు, ఫోక్ మ్యూజిక్‌ను గ్లోబల్ లెవల్‌లో కూడా ప్రాచుర్యం పొందేలా ఉన్నాయి. తన స్వరంతో ఇట్టే ఆకట్టు కుంటున్నాడు. ఒక పల్లెపాట పసందుగా, గమ్మత్తుగా ఉంటుండడంతో వినేవారికి ఊహలకు అందని అనుభూతిని కలిగిస్తున్నాయి.

ట్రెండ్ అవుతున్న ఫోక్ లవ్, జాన పదాలు సాంగ్స్..

పిల్లా నిన్నేమీ చేస్తినీ.. నా గుండెకు గాయం చేస్తివే.

కాలానికి ఎదురేల్లి కలగన్న పిల్లా..

కట్టే కాలను అంటున్నదే.. తడిసి ముద్దనైదే నా దేహమే..

ఎల్లమ్మావే.. మైసమ్మావే..పోసమ్మావే...

సర్వలోక పరమేశ్వరా..సర్వ సుందర శంకరా..

జై ఇండియా.. జయహో ఇండియా..

భీమాచా పోరా.. లయి ఉసారా..

బహుజన నాయకుడు.. భారత రత్నమతడు..బాబా సాహెబ్ అంబేద్కరుడు..

అవకాశం కల్పిస్తే..

నేనేంటో నిరూపించుకుంటా

జుపాకి విజయ్ ఫోక్ సింగర్ ఇచ్చోడ.

సినీ పరిశ్రమలో నేను పాటలు పాడేందుకు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నాను. పాటలే ప్రాణంగా బతుకు బండిని నెట్టుకొస్తున్నాను. కొన్ని టీవీ షోలలో పాల్గొన్నాను. అవకాశం కల్పిస్తే నేనేంటో నిరూపించుకుంటా.

# నేను ఇచ్చోడ ప్రభుత్వ బడిలోనే చదివాను

బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.. మాట ఇచ్చాను.. నిధులు మంజూరు చేయించాను

విద్యార్థులతో కలిసి భోజనం.. పాత జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్న ఎమ్మెల్యే

నాయకులతో కలిసి ప్రభుత్వ పాఠశాలల సందర్శన.. త్వరలోనే పనులను ప్రారంభిస్తా..



ఇచ్చోడలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే.



విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



విద్యార్థులకు చదువు విలువ గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే అనిల్

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** నేను గత ముప్పై తొమ్మిది ఏళ్ల క్రితం ఇదే ఇచ్చోడ ప్రభుత్వ పాఠశాలలోనే చదు వుకున్నాను. అప్పట్లో ప్రభుత్వ బడులలో అరకొర వసతులు.. చాలి చాలని తరగతి గదులు.. సమస్యల తో నిత్యం సాహవాసం.. మౌలిక వసతులు అంతం తే.. క్రీడ సౌకర్యాలు కరువే.. నిరుత్సాహం పడకుండా తోటి విద్యార్థులతో కలిసి ఆటలు ఆడుకున్నాను.. నా ఎదుగుదల కోసం అమ్మ, నాన్నలు పడుతున్న కష్టాల ను వృధా కానివ్వలే.. ఏనాడు కూడా చదువుపై అశ్రద్ధ చేయలేను. పట్టుదలతో ఉన్నత చదువులు చదివా ను.. నా పిల్లల్ని కూడా ఉన్నత చదువులను చదివి స్తున్నాను.. మీరందరు కూడా ఉన్నత చదువులు చదవాలి.. ప్రభుత్వాలు మీకు ఎప్పుడూ తోడ్పాటును అందిస్తున్నాయి.. అమ్మ నాన్నల కలలను సాకారం చేయాలి.. బోథ్ నియోజక ప్రజల దీవెనలతో నేడు ఎమ్మెల్యే అయ్యాను.. అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం స్తానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇచ్చోడ జడ్పీ సెకండరీ పాఠశాల, గిరిజన గురు కుల బాలుర పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. తాను చదువుకున్న రోజుల్లో పాత జ్ఞాపకాలను విద్యా ర్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రూ.10 కోట్ల 50 లక్షల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇచ్చోడ జడ్పీఎస్ఎస్ కూ రూ. 5 కోట్లు, మహిళా డిగ్రీ కాలేజి భవన నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు, గిరిజన గురుకుల బాలికల పాఠశాలకు రూ.50 లక్షల నిధులు, ఇచ్చోడ గిరిజన గురుకుల బాలుర పాఠశాలకు రూ.1 కోటి నిధులు, నేరడిగొండ మండలంలోని లఖంపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు రూ. 1 కోటి నిధులు, కుంటాల బాలికల ఆశ్రమ పాఠశాలకు రూ. కోటి చొప్పున నిధులను మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే వివరించారు.

గతంలో ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పకుండా నెరవేరుస్తూ, అందరికి అందుబాటులో ఉంటూ ఎల్ల వేళలా నియోజక వర్గం అభివృద్ధికి నిధులను మంజూ రు చేస్తూ కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. మంజూరు ఆయన నిధులతో త్వరలోనే పనులను ప్రారంభించి, సకాలంలో పూర్తి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం గిరిజన గురుకుల బాలుర పాఠ శాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజ నం నాణ్యత, మెనూ గురించి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థుల చదువుల కోసం ప్రభుత్వాలు కల్పిస్తు న్న మౌలిక వసతులు, కంప్యూటర్ తరగతులు, ఏఐ క్లాసులు, తదితర వాటి కోసం వెచ్చిస్తున్న నిధుల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి, జీవితంలో తన లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులతో సరదాగా కబడ్డీ ఆడారు. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, గోవర్ధన్, మండల కన్వీనర్ ఏనుగు కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, నాయకులు తిరుమల గౌడ్, ముండే పాండు రంగ్, నరాల రవీందర్, సుభాష్ గాడిగే, రమేష్ నర్వాడే, సిద్దవార్ వెంకటేష్, రాథోడ్ ప్రవీణ్, గైక్వాడ్ గణేష్, మారుతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని రోడ్డు పై బైటయించిన రైతున్నాలు



**వాస్తవ నేస్తం,కోటగిరి:** యాసంగి బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డెక్కిన ఘటన నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. క్వింటాల్ కు రూ.500 బోనస్ వస్తుందన్న ఆశతో గత యాసంగి సీజలో పండించిన సన్నాలను కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ వేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కోటగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన బోనస్ డబ్బులు ఇవ్వకుండా ఖరీఫ్ సీజన్ కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే యాసంగి పంట బోనస్ ఇచ్చి ఖరీఫ్ సీజన్ బోనస్ పై క్లారిటీ ఇచ్చేంతవరకు కదిలేది లేదంటూ భీష్మించారు. రైతుల ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న తహసీల్దార్ గంగాధర్, రుద్రూర్ ఎస్సై సాయన్న ఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలలో క్వింటాల్ కు మూడు కిలోల చొప్పున తరుగు రూపంలో దోపిడీ చేస్తున్నారని రైతులు తహసీల్దార్ గంగాధర్ కు చెప్పగా ఈ విషయం తన దృష్టికి రాలేదని వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. అనంతరం తహసీల్దార్ గంగాధర్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వల్లేపల్లి శ్రీనివాస్, తేళ్ల రవికుమార్, ఎముల నవీన్, మోరే కిషన్,మామిడి శ్రీనివాస్, గౌతమ్,కాపు గాండ్ల శ్రీను, పత్తి సాయిలు,పి, సతీష్,గాండ్ల వీరేషం, మామిడి సాయిలు, గంగప్రసాద్ గౌడ్,ఉమ్మడి మండల రైతన్నాలు పాల్గొన్నారు.జ

## బీసి రిజర్వేషన్ల కోసం బంద్

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ నెల 14న తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆయన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు తనకు తెలియజేశారని ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.బీజేపీ నేతలను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, హైకోర్టు స్టేకు నిరసనగా, అలాగే ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని నిరసిస్తూ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చామని అన్నారు. 22 బీసీ సంఘాలు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యే సమయంలో హైకోర్టు స్టే విధించడం సరికాదని ఆయన అభిప్రాయ పడ్డారు. తమ బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కుంటున్నారని ఆయన విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అసెంబ్లీలో బీజేపీతో సహా అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. ఇది బీసీల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు. వ్యవస్థల మీద, ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికే ఈ బంద్ అని స్పష్టం చేశారు.

## రేవంత్ పులి కాదు పిల్లి...

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు... నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని హరీశ్ రావు నిలదీశారు.

"ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుతుందన్న కనీస సోయి రేవంత్ రెడ్డికి లేదు. సొంత పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక ప్రభుత్వంతో రాహుల్ గాంధీ ద్వారా ఒక్క ఫోన్ కూడా చేయించలేని స్థితిలో ఆయన ఉన్నారు" అని విమర్శించారు. ఢిల్లీకి బ్యాగులు మోయడమే కాకుండా, రాష్ట్ర బాగోగులను కూడా పట్టించుకోవాలని హితవు పలికారు.పొరుగు రాష్ట్రాల నీటి వినియోగంపై హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. "ఏపీ 463 టీఎంసీలు, కర్ణాటక 112 టీఎంసీలు, మహారాష్ట్ర 74 టీఎంసీల నీటిని ఆపుకుంటే మన పరిస్థితి ఏంటి? కింద గోదావరి, పైన కృష్ణా నీళ్లు వాళ్లు తీసుకుపోతే మన బతుకులు ఏం కావాలి?" అని ఆయన ప్రశ్నించారు.తరచూ తనను తాను 'నల్లమల బిడ్డ' అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, నల్లమలను ఆనుకుని ప్రవహించే కృష్ణా నదికి, మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరుగుతుంటే ఎందుకు స్పందించడం లేదని హరీశ్ రావు మండిపడ్డారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com